



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ | మంగళవారం 27 -05-2025 | సంపుటి ; 01 సంచిక :168 | ఎడిటర్ ; పెనుగొండ సతీష్ | పేజీలు ; 08 | వెల ; 5 రూ/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla





# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

## గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

- మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి

గాంధీనగర్, మే26 (ఆకాంక్ష):

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత

మిగతాది 2 లో...



### రానున్న మూడ్రోజులు

# భారీ వర్షాలు

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

## హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు



హైదరాబాద్, మే26 (ఆకాంక్ష):

రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల

మిగతాది 2 లో...



### అందాల పోటీలకు

# 200 కోట్లు

## రైతన్నలకు మాత్రం మొండిచేయి

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట, మే26 (ఆకాంక్ష):

అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు

మిగతాది 2 లో...

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, మే26 (ఆకాంక్ష):

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్

మిగతాది 2 లో...

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

## అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు

## సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ



హైదరాబాద్, మే26 (ఆకాంక్ష): ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు– ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ

మిగతాది 2 లో...

# చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

## ఐదురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రాక



హైదరాబాద్, మే26 (ఆకాంక్ష):

హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు– నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు,

### కులగణన ముమ్మాటికీ

# రాహుల్ విజయం

## ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



న్యూఢిల్లీ ,మే26 (ఆకాంక్ష):

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ

మిగతాది 2 లో...

# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

## ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం

## గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్



హైదరాబాద్, మే26 (ఆకాంక్ష):

తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్

మిగతాది 2 లో...

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## అందాల పోటీలకు 200 కోట్లు

దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం



ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళు_న్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్ధే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.


## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా






గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు- మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు- , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్టర్న్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.



# తాజ్మహల్ రక్షణకు యాంటీ డ్రోన్ వ్యవస్థ



**ఆకాంక్ష:** తాజ్మహల్ వద్ద యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని CISF నిర్ణయించింది. తాజ్ భద్రతాధికారి సయ్యద్ ఆరిఫ్ ఈ విషయాన్ని వెల్లడించారు.కట్టడం చుట్టూ సుమారు 8 కి.మీ పరిధిలో ఆ వ్యవస్థ పనిచేస్తుందని, ఏదైనా డ్రోన్ ప్రవేశిస్తే దాన్ని అడ్డుకుంటుందని వివరించారు. మరికొన్ని రోజుల్లో వ్యవస్థ ఏర్పాటు పూర్తవుతుందని పేర్కొన్నారు.ఆర్డీఎక్స్తో తాజ్ను పేల్చేస్తామని నిన్న బాంబు బెదిరింపు వచ్చిన సంగతి తెలిసిందే.

# జర్మనీలో షూటింగ్ వరల్డ్ కప్ లో భారత షూటర్ల జోరు......



**జర్మనీ :** జర్మనీలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్ వరల్డ్ కప్లో భారత యువ షూటర్ల పతకాల పంట కొనసాగుతోంది. ఆదివారం మరో రెండు పతకాలు ఖాతాలో చేరాయి. ఆ రెండు మెడల్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్డ్ టీమ్ ఈవెంట్లోనే దక్కాయి. నరేన్ ప్రవీణ్-ఖ్యాతీ చౌదరి జోడీ రజతం గెలవగా మిగిలిన హిమాన్షు-శాంభవి క్షీర్సాగర్ జంట కాంస్యం సాధించింది.

# విశాఖలో 67 మంది ఆల్ ఇండియా రేడియో కళాకారులకు సన్మానం



**విశాఖపట్నం,ఆకాంక్ష:** విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో ఆల్ ఇండియా రేడియో గుర్తింపు పొందిన 67 మంది బీ గ్రేడ్ కళాకారులను సత్కరించారు. వీరిలో నలుగురు ఏ టాప్ గ్రేడ్, 8 మంది ఏ గ్రేడ్, 27 మంది బీ టాప్, 27 మంది బీ గ్రేడ్ కళాకారులు ఉన్నారు.ఈ సందర్భంగా సంగీతం, సాహిత్యం, నృత్యం వంటి అన్ని కళలను ప్రోత్సహించడమే కళాభారతి లక్ష్యమని అధ్యక్షుడు మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు.

# చెస్ క్రీడాకారుడు శౌర్యను అభినందించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్.....



**విజయవాడ, ఆకాంక్ష:** విజయవాడ నగరానికి చెందిన చెస్ క్రీడాకారుడు కొండ్రు శౌర్య చెస్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి నగరానికి, రాష్ట్రానికి మరింతగా మంచిపేరు తీసుకురావాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.సోమవారం ఉదయం పటమట అశోక్నగర్లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో కరెన్సీనగర్కు చెందిన చెస్ క్రీడాకారుడు కొండ్రు శౌర్యను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. శౌర్యకు చెస్ లో శిక్షణిచ్చిన ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన వి.ఆర్.బొబ్బాను కూడ ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదిన పల్నాడులో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్%-%11 బాలుర చెస్ టోర్నమెంట్లో కొండ్రు శౌర్య బంగారు పతకం గెలుచుకోవడం అభినందనీయమన్నారు. ఈ పోటిల్లో 7 ఆటల్లో 6.1.2 పాయింట్లను శౌర్య సాధించారని చెప్పారు.ఆగస్టు 2 నుంచి 8వ తేది వరకు మహారాష్ట్రలో జరుగునున్న అండర్%-%11 నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో శౌర్య మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నాడని, ఈ పోటిల్లో కూడా శౌర్య మంచి ప్రతిభ చూపి, పతకాలు సాధించి మన రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆకాంక్షించారు. క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులను ప్రొత్సహిస్తోందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గుర్తుచేశారు. శౌర్య కోచ్ అయిన వి.ఆర్.బొబ్బా, రచన బొబ్బాలతో పాటుగా శౌర్య తల్లిదండ్రులు పూర్ణచంద్రరావు, పావని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ను కలిసినవారిలో ఉన్నారు.

# అందరికీ ఇళ్ళు పథకంలో స్థలాలు మంజూరు చేసిన లబ్ధిదారుల సర్వేను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి



**గుంటూరు, ఆకాంక్ష:** సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఏ జయలక్ష్మి అందరికీ ఇళ్ళు పథకం సర్వేపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ అందరికీ ఇళ్ళు పథకంలో స్థలాలు మంజూరు చేసిన లబ్ధిదారుల సర్వేను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలో గుర్తించిన వివరాలు ప్రకారం సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ వెరిఫై చేసి అర్హులకు స్థలాలు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఈ డిస్ట్రిక్ మేనేజరు రత్నం పాల్గొన్నారు.

# అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత సమయంలో సానుకూలంగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం, ఆకాంక్ష:** ప్రజల నుండి అందుతున్న అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత సమయంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డీఓ కే స్వాతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికు-మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా విని సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను వీలైనంతవరకు సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఆ ప్రకారంగా కలెక్టరేట్లో మొత్తం 145 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,117 అర్జీలు అందగా, ఇప్పటివరకు 21,269 అర్జీలు పరిష్కరించామని మిగిలిన 1848 అర్జీలు కూడా సత్వరమే పరిష్కరించాలన్నారు.అర్జీదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పి జి ఆర్ ఎస్ు మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రజల్లో సంతృప్తి లేదని, జిల్లాలో మంచి అభిప్రాయం లేదన్నారు. ఇంకా కొత్త కొత్త సమస్యలు కొనసాగుతున్నాయన్నారు ఇది చాలా విచారించదగ్గ విషయం అన్నారు. మొదట్లో బాగున్నప్పటికీ తరువాత రాను రాను ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందన్నారు. తన వద్ద సమస్యల పరిష్కారానికి సంబంధించి ఎండార్స్మెంట్లు సంతకాలు చేయించుకొని సంబంధిత అర్జీదారులకు పంపడం లేదని తెలుస్తోందన్నారు.అర్జీలపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అర్జీదారులకు తప్పనిసరిగా సమాధానం తెలుగులో పంపాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులతో మాట్లాడే ఉద్యోగులు కఠినంగా ప్రవర్తించడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ఇకపై ఎవరైనా సరే ఓపికగా మర్యాదపూర్వకంగానే అర్జీదారులతో మాట్లాడాలని స్పష్టం చేశారు.కింది స్థాయి ఉద్యోగులకు అర్జీదారులతో సావధానంగా మాట్లాడే విధానం గురించి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చూసుకోవలసిన బాధ్యత అధికారులు, ఉద్యోగులపై ఉందన్నారు. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. యోగాంధ్ర కార్యక్రమం ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, ప్రతి ఒక్క ఉద్యోగి తన పేరును నమోదు చేసుకోవాలని జిల్లా అధికారులు ఆ దిశగా దృష్టి సారించి ఉద్యోగులందరూ నమోదయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో ఎంపీడీవో యోగ పట్టణ, మండల స్థాయి కమిటీలకు చైర్మన్గా వ్యవహరిస్తారని వారు సూచించిన విధముగా మిగిలిన అధికారులు తప్పనిసరిగా నడుచుకోవాలన్నారు. సంయుక్త కలెక్టర్ నోడల్ అధికారిగా జారీ చేసే సూచనలు, సలహాలు విధిగా పాటించాలన్నారు. ఈ నెల 27వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జడ్పీ కన్వెన్షన్ హాల్ నుండి సాయిబాబా దేవాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని అందులో జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.ఈ ర్యాలీకి కావలసిన ఏర్పాట్లు మున్సిపల్, ఆయుష్ శాఖలు పర్యవేక్షించాలన్నారు.సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతులను డీఈఓ డిపిఓ పోలీస్ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. యోగ పై రాష్ట్రస్థాయి కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నామని ప్రతి జిల్లాకు ఒక ఇతివృత్తంతో నిర్వహించడం జరుగుతుందని మన కృష్ణా జిల్లాకు 5000 మంది ఆటో, లారీ రవాణా సంఘాలతో నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం త్వరలో ఒక సమావేశాన్ని వారితో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామాలు వంటి యోగా ప్రోటోకాల్ పై పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు.గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికి తిరిగి యోగాంధ్ర కార్యక్రమం లో ప్రజలను భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఇన్చార్జి సీఈవో ఆనందకుమార్, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా పి డీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, పంచాయతీరాజ్ ఎస్. ఈ .రమణారావు, ఆర్డబ్ల్యూఎస్., రహదారులు భవనాలు ఈఈ లు నటరాజు, లోకేష్, డీఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిపిఓ అరుణ, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆవేదనను ఆలకించారు.. ట్రై సైకిళ్లు అందించారు......



**విజయవాడ, ఆకాంక్ష:** దివ్యాంగుల ఆవేదనను ఆలకించి ఆపై సత్వరం స్పందించి మూడు చక్రాల సైకిలును అందజేసి జీవిత మార్గానికి బాటవేసిన జిల్లా యంత్రాంగం.. ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) దివ్యాంగుల జీవన మార్గానికి బాటలు వేసింది.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్లో ఒక కార్యక్రమాన్ని ముగించుకొని పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో దివ్యాంగుణ్ని చూసి చలించి అతని వద్దకు వెళ్లి అర్జీని స్వీకరించి అదేరోజు బాధితునికి మూడు చక్రాల సైకిల్ను అందించిన వార్తా కథనాన్ని చూసి అదే పరిస్థితిలో ఉన్న మరికొందరు తమకు కూడా న్యాయం జరుగుతుందనే ఆశతో మే 12వ తేదీన జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నగరంలోని 21వ డివిజన్కు చెందిన సింహాద్రి క్షీరవర్ధి, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్లు తాము నిరుపేద కుటుంబాలకు చెందినవారమని ఎలాంటి జీవనాధారం లేదని, నడవలేని స్థితిలో ఉన్న తమకు మూడు చక్రాల సైకిళ్లను అందజేసి ఆదుకోవాలని తద్వారా ఏదో ఒక జీవన మార్గాన్ని వెతుక్కుంటామని అర్జీలను సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం దివ్యాంగుల అర్హతలను పరిశీలించి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల సహాయంతో సోమవారం కలెక్టరేట్లో ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందించారు. అతి తక్కువ సమయంలో తమకు ఉచితంగా వాహనాలు అందజేయడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## పీజీఆర్ఎస్ ద్వారా 167 అర్జీల స్వీకరణ....

సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా 167 అర్జీలు స్వీకరించినట్లు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 65, పోలీస్ 30, ఎంఏయుడి 14, పంచాయతీరాజ్ 6, సర్వే 4, డిఆర్డిఏ 5, వైద్య ఆరోగ్యం 2, హౌసింగ్ 8, ఏపీసీపీడీసీఎల్ 2, డ్వామా 2 , జలవనరులు 2, బీసీ కార్పోరేషన్కు 7, ఎస్సీ కార్పొరేషన్ 1, వ్యవసాయం 2, గ్రామ, వార్డు సచివాలయాలు 3, ఉపాధి కల్పన 1, మార్కెటింగ్ 2, ఆర్డబ్ల్యూఎస్ 1, ఆర్ అండ్ బీ 3, నైపుణ్యాభివృద్ధి 1, సాంకేతిక విద్య 1, విభిన్న ప్రతిభావంతులు 1, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3, బ్యాంకింగ్ 1 అర్జీలు ఉన్నాయన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆయా జిల్లా అధికారులు క్షుణ్నంగా పరిశీలించి, గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# యోగాంధ్ర పోటీల్లో పాల్గొనండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**జూనియర్, యంగ్, సీనియర్ గ్రూప్ కేటగిరీల్లో పోటీలు**
**గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీల నిర్వహణ**




**విజయవాడ, ఆకాంక్ష:** యోగాసనాల విశిష్టత గురించి ఆలోచింపజేసేలా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు యోగాంధ్ర-2025 పోటీలను నిర్వహించి, విజేతలను సత్కరించడం జరుగుతుందని.. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో యోగా పోటీలు జరగనున్నాయని.. గ్రామస్థాయి విజేతలు మండల స్థాయికి, మండలస్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్ప్లే), వైజ్ఞానికి యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని.. గ్రామ, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా గ్రామ పంచాయతీకార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. యోగా స్లోగన్, యోగా షార్ట్ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా %త్తీసఱర్ఎశీస్త్రుఖఅస్త్రత్తీఖఎశీఎజూ25ఏస్త్రమ్ఖఅశ్రీ.ఎశీఎ% మెయిల్కు పంపించాల్సి ఉంటుందన్నారు. తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు తదితర వివరాలను తెలియజేయాలని, పోటీలకు సంబంధించి పూర్తి వివరాలకు 79818 78013 (డా. రత్నప్రియదర్శిని) నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.



# రోడ్డు కు కొలతలు వేయండి:త్వరితగతిన కొలతలు వేసి రోడ్ ఇవ్వండి

**ఎడ్లపాడు,ఆకాంక్ష:** మండల కేంద్రమైన యడ్లపాడు జాతీయ రహదారి నుండి విశ్వనాథ కంద్రిక వరకు గల రోడ్డు కు కొలతలు వేయాలని కోరుతూ ఎమ్మార్వో కు వినతిపత్రం రైతులు అందించారు.అయితే ఇంతవరకు కొలత కొలవక పోవడంతో గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ విజయశ్రీ ని కలిసి విషయం గుర్తు చేశారు.



# తనువు మనసును ఏకం చేసి. సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసి.

**కార్యక్రమంలో భాగస్వాములైన అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు**

- యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ సొంతం
- ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర
- 26 జిల్లాల్లో, 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రచార కార్యక్రమాలు
- కనీసం రెండు కోట్లమందికి యోగాను చేరువచేసేందుకు కృషి
- ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి





**విజయవాడ, ఆకాంక్ష:** శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు, నగర ప్రజలు పాల్గొని డా. రత్న ప్రియదర్శిని మార్గనిర్దేశనంతో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ మే 21న ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం కల్పించాలనే యోగాంధ్రను నిర్వహిస్తున్నామని, గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయి విజేతలు జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రధానితో ఇంటరాక్ట్ కానున్నారని స్పెషల్ సీఎస్ కృష్ణబాబు తెలిపారు.

### ప్రత్యేక ట్రైనర్లతో జిల్లాలో కార్యక్రమాలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ....

ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే, యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ తదితరాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

### యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి: ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతోందన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాసనాలు నేర్పిస్తున్నామన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆర్టిస్టిక్ యోగాలో శిక్షణ ఇస్తూ, యోగాకు గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తున్న ట్రైనర్ బి.శిరీష విద్యార్థుల కళాత్మక యోగా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. రమేష్ కొల్లేటి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు భాగస్వాములయ్యారు.

# ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలి:జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ.




**గుంటూరు, ఆకాంక్ష:** జిల్లాలో వర్షాకాలంలో ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అవసరమైన ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని డిఆర్సి సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమావేశ ఎజెండా అంశాలకు సంబంధించి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుంచి వైకుంఠపురం వరకు నావిగేషన్ ఛానల్ 4 లో ఇసుక త్రవ్వకాలకు సంబంధించి సర్వే పూర్తి అయిన వెంటనే పెనుమాక, రాయపూడి, వెంకటాయపాలెం, లింగాయపాలెం, బోరుపాలెం, అబ్బురాజుపాలెంలో ఇసుక పూడికతీతకు బోట్స్ మెన్ సొసైటీకి కేటాయింపుపై సాంకేతిక నివేదికను వారంలో అందించాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. లింగాయపాలెం స్టాక్ పాయింట్ ను నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు పెండింగ్ లో ఉన్న ఇసుక లిఫ్టింగ్ చార్జీలను తహాశీల్దారు నుంచి నివేదిక అందించిన వెంటనే మంజూరు చేయాలన్నారు. పట్టా భూముల్లో ఇసుక త్రవ్వకాలకు అవసరమైన అనుమతులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో జిల్లా అవసరాలకు అనుగుణంగా స్టాక్ యార్డులలో ఇసుక నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి డి శ్రీ వెంకట సాయి , గుంటూరు ఆర్‌టిఓ శ్రీహరి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా పంచాయతీ అధికారి సాయి కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఇ.ఇ. కేసి డివిజన్ కన్జర్వేటీవ్ రవి కిరణ్, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండి.నజీమా బేగమ్, ఆర్డిఓ కే.శ్రీనివాస రావు , కొల్లిపర , తాడేపల్లి తహాశీల్దార్లు సిద్ధార్థ,డి సీతారామయ్య , ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా స్వాతి హోమం నృసింహ జయంతి వేడుకలు.

**సింహాచలం, ఆకాంక్ష:** సెలవు అనంతరము తిరిగి విధులకు హాజరైన సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు సోమవారం డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత నుండి, బాధ్యతలు స్వీకరించారు. తొలిత శ్రీ సింహాద్రినాదుని దర్శించుకున్నారు వీరికి ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు ఆనంద కుమార్ ఆలయ అర్చకులు సీతారామాచార్యులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి ముందుగా స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ వేద పండితులచే వేద ఆశీర్వచనం అనంతరము ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి పిల్లా శ్రీనివాసరావు ఎన్ ఆనంద్ కుమార్ స్వామివారి శేష వస్త్రముతోసత్కరించగా ఏ ఈ ఓ పిల్లా శ్రీనివాసరావు స్వామి వారి ప్రసాదము అందజేశారు.తదుపరి ఈనెల 8 వ తేదీన స్వామివారి స్వాతి నక్షత్రం రోజున అత్యంత వైభవంగా జరిపించుటకుగాను స్వాతి హోమంలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఈవో వెంద్ర త్రినాధరావు తెలిపారు.స్వాతి హోమం ఏర్పాట్లపై స్వామివారి కల్యాణ మండపం వివిధ విభాగాధిపతుతో కలసి పరిశీలించారు.వీరితో సహాయ కార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్, పిల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణ అధికారి జి వి ఎస్ కే ప్రసాద్, త్రిమూర్తులు కంచి మూర్తి మూలా వాసు పి ఆర్ ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

# అర్హత ఉన్నవారికే సిసిఆర్సీ కార్డులు అందించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి



**గుంటూరు, ఆకాంక్ష:** సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , సిసిఎల్ఏ జయలక్ష్మి , వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు,అన్నదాత సుఖీభవ పథకంపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ లో వాస్తవంగా పంటల సాగు చేస్తున్న కౌలు రైతులు అందరికీ సిసిఆర్సీ కార్డులు అందించేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు సుమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.అర్హత ఉన్నవారికే సిసిఆర్సీ కార్డులు అందించేలా మండల జిల్లా స్థాయి వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హులైన రైతులు వివరాలను వెబ్ ల్యాండ్ లో గ్రామ, మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో వెరిఫై చేసిన జాబితాలను రెండు రోజుల్లో అందించాలన్నారు. వెబ్ ల్యాండ్ రైతుల ఆధార్ నెంబర్లు తప్పులు ఉంటే రెవిన్యూ అధికారుల ద్వారా సరి చేయించి వివరాలను అందించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 1244 మంది రైతులు ఆధార్ వివరాలు సవరించుకోవాలి:తహసీల్దార్ బి.విజయప్రసాద్



**ఘంటసాల, ఆకాంక్ష:** అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం లబ్దిదారుల వివరాల పరిశీలనలో భాగంగా 1244 మంది రైతులు ఆధార్ వివరాలు సవరించుకోవాల్సి ఉందని తహసీల్దార్ బి.విజయప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ మరియు పంట సాగు హక్కు పత్రాల జారీపై వీఆర్వోలు, వీఆర్ఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆధార్ వివరాలు సవరించుకోవాల్సిన రైతులు వెంటనే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి తగు వాస్తవ వివరాలను తాలుకా సమాచారం అందజేసి ఆన్ లైన్ లో సరి చేసుకోవాలన్నారు. తద్వారా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం తాలూకా లబ్ది అందేలా తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఆధార్ వివరాలు సవరించుకోవాల్సిన రైతుల వివరాలు ఆయా రైతు సేవా కేంద్రాల నోటీసు బోర్డులలో ప్రదర్శించటం జరుగుతుందని తెలిపారు. పంట సాగుదారు హక్కు పత్రాలను సాగు చేసే ప్రతీ రైతుకు అందజేయటం జరుగుతుందని ( రైతులు) కౌలుదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ, రీ సర్వే డిటి శ్రీనివాసరావు. వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామి వారి నిత్య కల్యాణం



**సింహాచలం, ఆకాంక్ష:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# సమస్య ఏదైనా చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృష్ణా పోలీస్ శాఖ మీ ముందుంటుంది:జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం, ఆకాంక్ష:** ప్రజలు ఎదుర్కొనే సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా ఉంటుందని, చిత్తశుద్ధితో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వారి యొక్క ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కి సమర్పించగా, ఆ సమస్యను విని సంబంధిత పోలీస్ అధికారికి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## మహానాడు విజయవంతం మన బాధ్యత : మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ,ఆకాంక్ష:** నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీసంఖ్యలో తరలి వెళ్లాలి.దేవని గడప కడపలో జరిగి తొలిమహానాడు విజయవంతం మనందరి ప్రధాన బాధ్యత. తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్ష ఎన్నిక మొదలు అనేక సంస్థాగత నిర్ణయాలకు కేంద్రబిందువు కానున్న మహానాడు మనకెంతో ప్రత్యేకం. ఈ మహానాడులో యువత, మహిళలు, రైతుల సంక్షేమం సహా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ప్రధాన అజెండాగా పలు నిర్ణయాలను అధినాయకత్వం ప్రకటించనుంది. అదేవిధంగా కూటమిప్రభుత్వ ఏడాది పాలనా విజయాలు, భవిష్యత్ ఆలోచనలపై మహానాడులో సమగ్రచర్చ జరగనుంది. మూడురోజులు కన్నుల పండువగా జరిగే తెలుగుప్రజల మహాపండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. వర్షం వచ్చినా కార్యకర్తలకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీస్, రెవెన్యూ తదితర విభాగాలు, స్థానిక నాయకుల సహకారంతో మహానాడుకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని చర్యలు చేపట్టారు. కడపలో జరుగుతున్న తొలి మహానాడుకు నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు, నారా.. నందమూరి అభిమానులు భారీసంఖ్యలో తరలివెళ్లి, జయప్రదం చేయాలి. మహానాడుకు వెళ్లినవారు తిరిగి గమ్యస్థానాలకు చేరేవరకు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు పాటించాలి.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్



**బాపట్ల, ఆకాంక్ష:** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలిస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు మే 26న సోమవారం చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను డిఎస్పీ మోయిన్ స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పై 59 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక రూపంలో జిల్లా ప్రగతి:జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, ఆకాంక్ష:** జిల్లా ప్రగతిని పుస్తక రూపంలో తీసుకురానున్నామని, అందుకు సంబంధించిన ప్రగతి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి పుస్తకం తయారీ కోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమర్పించవలసిన ప్రగతి నివేదికపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సర కాలంగా సాధించిన ప్రగతిపై ఒక పుస్తకం తయారు చేస్తున్నామని, వివిధ ప్రభుత్వ శాఖలు అందుకు సంబంధించిన వివరాలను త్వరితగతిన సమర్పించాలన్నారు.ఆయా శాఖలు చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులను తెలియజేస్తూ క్లుప్త నివేదికను అందించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య, జిల్లా పంచాయతీ, ఉపాధి హామీ పథకం, డి ఆర్ డి ఏ, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, పీఎం సూర్యఘర్, వరదల సమయంలో అందించిన సేవలు, వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశ్రమలు ఉపాధి కల్పన, రహదారులు భవనాలు, గృహ నిర్మాణం తదితర శాఖలు ప్రత్యేక దృష్టి సారించి నివేదికను సిపిఓ కి సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జడ్పీ ఇంచార్జి సీఈఓ ఆనంద్ కుమార్, సిపిఓ ఎస్ భీమరాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, డీఈవో పీవీజే రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ కుముదిని సింగ్, డిపిఓ జే అరుణ, డ్వామా,డిఆర్డిఏ పిడీలు శివప్రసాద్, హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిఎస్ఓ వి పార్వతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యానంద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిటి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, అటవీ శాఖ అధికారిణి సునీత తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంగ భవాని ని అరెస్ట్ చేయండి: మున్సిపల్ ఉద్యోగులు సిఐకి వినతి.




**చిలకలూరిపేట, ఆకాంక్ష:** పట్టణమున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతి కి మాకు ఎటువంటి సంబంధం లేదని సోమవారం మున్సిపల్ ఉద్యోగులు సిఐ పి.రమేష్ కు వినతిపత్రం అందించారు. అందులో లో 15మంది బాధిత ఉద్యోగుల పేర్లను నమోదు చేశామని తెలిపారు.అవినీతి చేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గంగా భవానిని అరెస్ట్ చేయాలని బాధిత ఉద్యోగులు తెలిపారు.గంగా భవాని ని అరెస్ట్ చేస్తే నిజానిజాలు బయటకు వస్తాయని అన్నారు

# జగన్ ఉనికి రాష్ట్రప్రగతి ప్రజల మనుగడకే ప్రమాదం:మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట , ఆకాంక్ష:** జగన్ రాక్షసపాలనకు విసిగిపోయే ప్రజలు కూటమిపార్టీలను భారీ మెజారిటీతో గెలిపించారు.మహానాడు విజయవంతంపై రాజంపేట టీడీపీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం కడపలో జరిగే తొలి మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలి.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కడపలో జరుగుతున్న తొలి మహానాడుని కనీవినీ ఎరుగని విధంగా దిగ్విజయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మహానాడు జనసమీకరణ కమిటీ సభ్యుడిగా తనకు అప్పగించిన బాధ్యతల్లో భాగంగా రాజంపేటలో పర్యటించిన ప్రత్తిపాటి, స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్, ప్రజలు మెచ్చేలా ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలతో దేశం గర్వించేలా పార్టీని నడిపారని పుల్లారావు చెప్పారు. ఆ మహానుభావుడి ఘనతను, చరితను స్మరించుకుంటూ ఏటా తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించుకునే గొప్ప పండుగ మహానాడు అని ప్రత్తిపాటి



చెప్పారు. స్వర్గీయ ఎన్టీఆర్ బాటలో పార్టీ బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు అనతికాలంలోనే తన పనితీరు,పాలనాసంస్కరణలతో ప్రజల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నీతి అయోగ్ సదస్సులో మన నాయకుడు ఇచ్చిన ప్రజంటేషన్ ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు సహా ఎందరినో విశేషంగా ఆకట్టుకుందున్నారు. చంద్రబాబునాయుడి ఆలోచనలు నాయకత్వమే మనరాష్ట్రానికి పెద్ద ఆస్తి అని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనల్లో రాష్టాభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన నిర్ణయాలుంటే, జగన్ చేసిన పర్యటనల్లో స్వప్రయోజనాలు కేసులమాఫీ వ్యవహారాలుండేవని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. యువ నాయకుడు నారా లోకేశ్ అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో తనదైన శైలిలో దూసుకుపోతూ చెరగని ముద్ర వేస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా తెలుగుదేశానికి భవిష్యత్ దిక్సూచిగా లోకేశ్ నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చడంతోపాటు, పార్టీకార్యకర్తలకు అండగా నిలుస్తూ వారి రక్షణబాధ్యతల్ని లోకేశ్ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఏనాడూ రానంత భారీమెజారిటీ కొన్ని నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో టీడీపీకి వచ్చిందని ప్రత్తిపాటి చెప్పారు. అలాంటి నియోజకవర్గాల్లో చిలకలూరిపేట ఒకటన్న ప్రత్తిపాటి, మంగళగిరిలో లోకేశ్ భారీ మెజారిటీ సాధించి, తన శక్తిసామర్థ్యాలు నిరూపించుకున్నాడన్నారు. రాబోయే 40 ఏళ్లపాటు తెలుగుదేశం పార్టీని ప్రజలు మెచ్చేలా నడిపించడం కోసం లోకేశ్ ఎంతో దూరదృష్టితో పనిచేస్తున్నాడన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఎనలేని నమ్మకం, భరోసా కల్పించి పార్టీ కార్యకలాపాల్లో లోకేశ్ తనదైన ముద్రవేస్తున్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. రాజంపేట ఇన్ ఛార్జ్ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి మహానాడుని రాష్ట్రం గర్వించేలా విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, పిల్లి కోటి తదితరులున్నారు.

## మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం, ఆకాంక్ష:** మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టెండర్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి సంబంధిత అధికారులతో మంగినపూడి బీచ్ ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే జూన్ నెల మొదటి వారంలో జరగనున్న మంగినపూడి బీచ్ ఉత్సవాలను కట్టుదిట్టంగా నిర్వహించాల్సి ఉందన్నారు.ఇందులో భాగంగా వివిధ ప్రదర్శనశాలలు, వంటశాలలు, బీచ్ కబడి, కయాకింగ్, పోటీల నిర్వహణ, పిల్లల వినోద క్రీడలు, మంచినీరు, మరుగుదొడ్లు, వేదికలు, విద్యుత్ దీపాలు అలంకరణ, సాహస క్రీడలు, గ్యాలరీలు తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు.వీటన్నిటిని ఏర్పాటు చేయుటకు వీలుగా టెండర్లు పిలవాల్సి ఉందన్నారు.పర్యాటక శాఖ, బ్రేవరేజెస్ కార్పొరేషన్ సమకూర్చే నిధులతో టెండర్లను ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందుకోసం సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని అందులో మెప్మా, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.ఆ కమిటీ బీచ్ లో ఏర్పాటు చేయవలసినా వసతులకు సంబంధించి ధరలు నిర్ధారించి త్వరితగతిన టెండర్లు పిలవాలన్నారు.బీచ్ ఉత్సవాలలో చేస్తున్న ఏర్పాట్లకు సంబంధించి ఖర్చు కాగల అంచనా వివరాలను పొందుపరుస్తూ పర్యాటక శాఖకు, బ్రేవరేజెస్ కార్పొరేషన్ కు పంపుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మెప్మా పీడీ సాయిబాబు, పంచాయతీరాజ్ ఎస్ ఇ రమణ రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నాడు నవరత్నాలను తుంగలో తొక్కిన జగన్

- నేడు సూపర్ సిక్స్ పథకాలపై దుష్ప్రచారమా....
- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట,, ఆకాంక్ష:** రాష్ట్ర ప్రజలు ఐదు సంవత్సరాల వైసీపీ పాలనకు చరమ గీతం పాడుతూ సరైన తీర్పు నిచ్చి కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగిస్తే , వైఎస్ జగన్ ప్రజల తీర్పును గౌరవించకుండా ధర్నాలు, ఆందోళనలంటూ ఉనికి కాపాడు కోవడానికి ప్రయత్నిస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జూన్ 12 నాటికి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంటే ఎన్నికల ఫలితాలు విడదలైన జూన్4 వ తేదీని వైసీపీ అధినేత వెన్నుపోటు దినంగా ప్రకటించడాన్ని తప్పు పట్టారు. ఎన్నికలకు ముందు జగన్ చెప్పిన పచ్చి అబద్ధాలకు జనం కర్రు కాల్చి వాత పెట్టినా, ఆయనకు జ్ఞానోదయం కలగడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అప్పుల్ని జగన్ ఐదేళ్ల పాలనతో పోల్చి చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. నాడు నవరత్నాలను తుంగలో తొక్కిసూపర్ సిక్స్ పథకాలపై దుష్ప్రచారం ఏడాది కూటమి పాలనలో సంక్షేమం ఊసే లేదని జగన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పకొట్టాల్సిన అవసరం ఉందని బాలాజి చెప్పారు. నవరత్నాలతో నిలువునా రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన భ్రష్ట చరిత్ర జగన్‌దని గుర్తు చేశారు. ఇచ్చిన వాగ్దానాల మేరకు -శీతల గిడ్డంగులు లేవని. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కనిపించ లేదన్నారు. భవిష్యత్తుపై రైతుకు భరోసా



లేకుండా చేసిన జగన్ -చివరకు ఆరోగ్యశ్రీని అస్వస్థతకు గురిచేసి అనారోగ్య పీడితుల్నీ వంచించారని ఆరోపించారు. చికిత్స వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచామని గొప్పలు చెప్పుకుని.. ఆస్పత్రులకు బిల్లులు బకాయిపెట్టి ఆరోగ్యశ్రీని ముంచేశారని గుర్తు చేశారు. ‘విద్యాదీవెన అంటూ ఆర్భాటం చేసి పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన జగన్, చేయూత ఇస్తానని చెప్పి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు మోచెయ్యి చూపించారన్నారు. చదువుతోనే సామాజిక హెూదా, ఆర్థిక ప్రగతి అంటూ అల్లిబిల్లి కబుర్లు చెప్పి విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యున్నతికీ కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టనుందని వెల్లడించారు. సంక్షేమ జోరును పెంచే దిశగా సంక్షేమ పథకాల అమలుపై కీలక నిర్ణయాలు తీసుకున్నారని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ప్రారంభం కాబోతున్నాయని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుందన్నారు.

## సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది...

**రామగిరి( ఆకాంక్ష: న్యూస్) :** సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 05 గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారంజి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, డివై.పి.ఎం.వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది రాజ్యసభ స్థానాలకు వచ్చే నెల 19న పోలింగ్



న్యూ డిల్లీ(ఆకాంక్ష న్యూస్) : రెండు రాష్ట్రాల్లో ఖాళీ కాబోతున్న ఎనిమిది రాజ్యసభ స్థానాల కు వచ్చే నెల 19న పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగియగానే అదేరోజు ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అసోం లో రెండు, తమిళనాడు లో ఆరు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. అసోంలో రాజ్యసభ సభ్యులు రంజన్ దాస్, బీరేంద్ర ప్రసాద్ బైస్యల పదవీకాలం జూన్ 14న ముగియనుంది. అదేవిధంగా తమిళనాడులో ఆరుగురు సభ్యులు అన్బుమణి రామదాస్, ఎం షణ్ముగం, ఎన్ చంద్రశేగరన్, ఎం మహ్మద్ అబ్దుల్లా, పీ విల్సన్, వైకో జూలై 24న పదవీ విరమణ చేయనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జూన్ 2న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. నామినేషన్‌ల దాఖలుకు జూన్ 9 వరకు గడువు ఇవ్వనున్నారు. జూన్ 10 నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. అభ్యర్థిత్వాన్ని వదులుకోవడానికి తుది గడువు జూన్ 12. జూన్ 19న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 23తో ఈ రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.

# గోదావరి నదిలో8 మంది గల్లంతు




కోనసీమ(ఆకాంక్ష న్యూస్) : జిల్లాలో 8 మంది యువకులు గోదావరి నదిలో గల్లంతయ్యారు. ముమ్మడివరం మండలం కమినిలంక వద్ద స్నానానికి 11 మంది గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో వీరిలో 8 మంది గల్లంతయ్యారు. మిగిలిన ముగ్గురు సురక్షితంగా బయటకొచ్చారు. ఈ 11 మంది కె.గంగవరం మండలం శురుల్లంకలో ఓ శుభకార్యానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీశ్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు.

# చెత్త సమస్యలను పరిష్కరించడం కోసం ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : బస్తీలు, కాలనీల్లో చెత్త సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎన్‌బీటీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను మేయర్ ప్రకటించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా బంజారాహిల్స్ వార్డులోని అన్ని బస్తీలు, కాలనీల్లో14 మంది సభ్యులతో కూడిన బృందాలు పర్యటించి చెత్తకుప్పలు తొలగించడం, నిర్మాణ వ్యర్థాలను తొలగించేలా అవగాహన కల్పించడం, దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారని అన్నారు.

# రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై హత్యాయత్నం!?



మాస్కో(ఆకాంక్ష న్యూస్) : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై హత్యాయత్నం జరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి జరిగినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గుంపులు గుంపులుగా వస్తున్న డ్రోన్ల మధ్యలో పుతిన్ హెలికాప్టర్ చిక్కుకున్నట్లు చెప్పారు. అయితే ఆ దాడి నిజమే అని ఎయిర్ డిఫెన్స్ డివిజన్ కమాండర్ యురీ దాస్కిన్ తెలిపారు.గత మంగళవారం కుర్స్క్ ప్రాంతంలో పుతిన్ పర్యటించారు. ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాల నుంచి ఆ ప్రాంతం విముక్తి పొందింది. ఈ నేపత్యంలో ఆ ప్రాంతాన్ని పుతిన్ విజిట్ చేశారు. తన పర్యటన సమయంలో గవర్నర్ అలెగ్జాండర్ కిన్షెటిన్‌ను కలివారు. అయితే ఆ సమయంలో ఉక్రెయిన్ డ్రోన్లు.. పుతిన్ హెలికాప్టర్‌ను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.ఛానల్ రష్యా 1కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. శత్రు దేశం డ్రోన్లతో దాడి చేసిందని, ఆ దాడి సమయంలో పుతిన్ తన హెలికాప్టర్‌లో ఉన్నారని, సమర్థవంతంగా తమ దళాలు ఆ డ్రోన్ దాడిని తిప్పికొట్టినట్లు కమాండర్ దాస్కిన్ తెలిపారు. కుర్స్క్ ప్రాంతంలో పుతిన్ పర్యటిస్తున్న సమయంలో.. అసాధారణ రీతిలో యూఏవీలను ఉక్రెయిన్ వదలింది. అయితే తమ దళాలు 46 యూఏవీలను కూల్చినట్లు రష్యా కమాండర్ పేర్కొన్నారు.డ్రోన్ల దాడి సయమంలో తమ వైమానిక రక్షణ దళాలు యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ కంబాట్ విన్యాసాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రెసిడెంట్ హెలికాప్టర్ క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శత్రు డ్రోన్లను తిప్పికొట్టామని, ఏరియల్ టార్గెట్లను పేల్చివేసినట్లు దాస్కిన్ తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సుమారు 764 ఉక్రెయిన్ డ్రోన్లను నేలకూల్చినట్లు రష్యా పేర్కొన్నది. శనివారం, ఆదివారం కూడా వందల సంఖ్యలో మానవరహిత వైమానిక వాహనాలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ దేశాల సహకారంతో రష్యాపై దాడులకు ఉక్రెయిన్ తెగిస్తున్నట్లు విదేశాంగ మంత్రి తెలిపారు.

# నకిలీ విత్తనాలను సరఫరా చేసిన ల కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలి


### రాష్ట్ర డీజీపీకి బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర బృందం ఫిర్యాదు



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ డిజిపి కార్యాలయంలో డిజిపి జితేందర్ రెడ్డి నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని %-% బీజేపీ %ూ% మోర్చా రాష్ట్ర బృందం డీజీపీకి ఫిర్యాదు చేసింది. ములుగు జిల్లా వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం కల్పించాలంటూ, బీజేపీ %ూ% మోర్చా రాష్ట్ర బృందం ఈరోజు రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా %ూ% మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ %-%"గత కొద్ది నెలలుగా %ూ×వీజీూచీూ, ూ×ుజుజు, దీూ్జు=, ూ×దీ×% వంటి కంపెనీలు నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతోనే ఈ మోసాలు జరుగుతున్నాయి. నాణ్యమైన విత్తనాలపై భరోసా ఉంచిన గిరిజన రైతులు పూర్తిగా నష్టపోయారు. అప్పుల్లో కూరుకుపోయిన కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన విషాదకర ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది కేవలం వ్యవసాయ విఫలత కాదు %-% అమాయక గిరిజనులపై అవినీతి రాష్ట్ర ప్రభుత్వ కుట్ర. బాధ్యులైన కంపెనీలపై పీడియాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇటువంటి మోసాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలి," అని తెలిపారు. 1. 3000 ఎకరాలు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి 800 వందల మంది గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మరియు చనిపోయిన 5 గురు రైతుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. 2. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలపై మనీలాండరింగ్ యాక్ట్ , అలాగే యజమానులపై పీడియాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 3. బాధ్యులైన ప్రభుత్వ అధికారులపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి. 4. భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమండ్ చెసారు. "మంత్రి సీతక్క గారికి ఇసుక క్వారీలపై ఉన్న శ్రద్ధ, అందాల పోటీలపై ఉన్న ఆసక్తి గిరిజన రైతుల ఆత్మహత్యలపై ఏమాత్రం లేదని, వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్పందించలేదని, ముఖ్యమంత్రి సమీక్షలు చేస్తున్నా, గిరిజన రైతుల విషయంలో పూర్తిగా విస్మరించారని, మంత్రివర్గంలో ఒక్క గిరిజన మంత్రిని కూడా నియమించని ఈ ప్రభుత్వ ధోరణి గిరిజనుల పట్ల అవమానకరంగా ఉంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ %ూ% మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శ రవి నాయక్ నేనావత్,రాష్ట్ర కార్యదర్శి కుంజా సంతోష్,మహేష్ రూపావత్,బానోత్ అనూష,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన..

- సామాజికవర్గాల వారీగా కసరత్తు
- వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సి,ఎస్టి, మైనారిటీలకు అవకాశం?
- మంత్రివర్గ విస్తరణపైనా చర్చలు
- మరో రెండు రోజులు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : పీసీసీ కార్యవర్గం ఎంపికకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్టు ఆ పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నెలాఖరున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణను కూడా అధిష్ఠానం తేల్చేపనిలో ఉన్న ట్టు తెలిసింది. నీతి అయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటకు పైగా వీరి మధ్య చర్చలు సాగాయి. రేవంత్‌తో పాటు పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉన్నారు. సోమవారం ఉదయం వేణుగోపాల్‌తో కలిసి రాహుల్‌గాంధీని కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలువనున్నారని తెలిసింది. అలాగే మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అపాయింట్‌మెంట్ లభించడంతో మరో రెండు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉంటారని తెలిసింది. మూడు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన పీసీసీ అధ్యక్షు డు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే పీసీసీ కార్యవ ర్గం ఎంపికపై తమ ప్రతిపాదనలను పార్టీ పెద్దల ముందు ఉంచినట్టు తెలిసింది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా కలిసి కార్యవర్గం ఎంపి క ప్రతిపాదనలపై మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చించినట్టు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడు, అధిష్ఠానం సంయుక్తంగా చేసిన కసరత్తుపై తుదిగా సీఎం రేవంత్‌రెడ్డితో అధిష్ఠానం చర్చించాక, పీసీసీ కా ర్యవర్గం, మంత్రివర్గ విస్తరణ రెండింటిపై స్పష్టత రానున్నదని ఈ వర్గాల సమాచారం. పీసీసీ కా ర్యవర్గం ఖరారు దాదాపు ఒక కొలిక్కి రావడంతో ఈ నెలాఖరున ప్రకటించే అవకాశం ఉన్నట్టు తె లిసింది. ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఈ మూడు పదవులలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ లో, ప్రభుత్వంలో ప్రాతినిధ్యం లభించని సామాజిక వర్గాలకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించబోతున్నట్టు తెలిసింది. ఎస్టీ, ఎస్సీ (మాదిగ), మైనార్టీ ఈ మూడు సామాజిక వర్గాలకు చెందిన వారికి వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం దక్కబోతున్నట్టు తెలిసింది. అలాగే కార్యవర్గంలో కీలకమైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులుగా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని కసరత్తు చేసినట్టు తెలిసింది.

### వచ్చే నెలలో మంత్రివర్గ విస్తరణ?

పీసీసీ కార్యవర్గం ఎంపిక కొలిక్కి రావడంతో పార్టీ అధిష్ఠానం మంత్రివర్గ విస్తరణపై ఇక దృష్టి సారించినట్టు తెలిసింది. ఈ నెలఖారున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించి, వచ్చే నెల జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం సూచనప్రాయంగా అంగీకరించినట్టు ఈ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే అంశం వల్లనే జాప్యానికి కారణంగా చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, స్పీకర్ రెండు కీలక పదవులు మాల సామాజిక వర్గానికి అవకాశం కల్పించడంతో కనీసం మంత్రివర్గంలో అయినా తమకు ప్రాధాన్యత కల్పించాలని మాదిగ సామాజిక వర్గం చేస్తోన్న డిమాండ్‌ను అధిష్ఠానం సీరియస్‌గా తీసుకొని ఆ దిశగా కసరత్తు చేస్తోన్నట్టు తెలిసింది. మంత్రివర్గంలో ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి దామోదర రాజనరసింహకు ప్రాతినిధ్యం కల్పించినప్పటికీ ఆయన తమ సామాజిక వర్గం కాదని ఆరుగురు మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేల వాదనతో అధిష్ఠానం ఏకీభవించినట్టు తెలిసింది. దీంతో మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే అంశంపై సందిగ్ధత నెలకొన్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా ఆరుగురు మాదిగ ఎమ్మెల్యేలు మరోసారి తమ డిమాండ్‌పై అధిష్ఠానంతో చర్చించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు అధిష్ఠానం పెద్దలకు కూడా లిఖిత పూర్వకంగా వారు లేఖ రాసారు. మంత్రివర్గ విస్తరణలో తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం లేఖ అందజేసిన విషయం తెలిసిందే. వీరిలో ఎమ్మెల్యేలు మందుల సామేల్ (తుంగతుర్తి), కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు), వేముల వీరేశం (నకిరేకల్), తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), కాలె యాదయ్య (చేవెళ్ల)లు ఉన్నారు. తమ కోటాలో మంత్రివర్గంలో ఉన్న దామోదర రాజనర్సింహ మాదిగ కాదని, ఆయనది ఉపకులమని వారు తమ లేఖలో పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ జనాభా రాష్ట్రంలో 2011 జనగణన ప్రకారం 33 లక్షల మంది ఉన్నారని, మాలలకు డిప్యూటీ సిఎం, స్పీకర్ పదవి దక్కడంతో మంత్రివర్గంలో అయినా తమకు చోటు కల్పించాలని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

# 4వ ఆర్థిక శక్తిగా భారత్

న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : భారతదేశం ఇప్పుడు 4వ అతి పెద్ద ఆర్థి క శక్తివంత దేశంగా అవతరించిందని నీతి ఆయో గ్ కార్యనిర్వాహణాధికారి (సిఇఒ) బివిఆర్ సుబ్రమణ్యం తెలిపారు. ఈ కీలక మైలురాయి సాధన దిశలో మనం జపాన్‌ను వెనకకు నెట్టివేశామని వివరించారు. ఇది మనకు మనం చెప్పుకునే ప్రగ తి కాదని, ఐఎంఎఫ్ ఇతర అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు వెలువరించిన తాజా గణాంకాల, నివేదికల క్రమంలో వెలుగులోకి వచ్చిన సత్యం అని వివరించారు. తాను ఈ ప్రగతి పథం గురించి వివరిస్తున్న దశలో మన ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల స్థాయిలో బలోపేతంగా ఉందని తెలిపారు. ఇది మన నాలుగవ స్థానాన్ని నిర్ధారించింది. ఇం తటితో ఆగిపోకుండా మనకు అన్ని రకాలుగా భౌ గోళిక రాజకీయ, ఆర్థిక అనుకూల పరిస్థితులు పలు విధాలుగా ఊతం ఇస్తున్నాయని సిఇఒ చె ప్పారు. అమెరికా, చైనా, జర్మనీ తరువాతి స్థానం మనదే అని, ఈ ప్రగతి పథం వేగం మరింత ఇనుమడిస్తే ఇక మనం వచ్చే రెండేళ్లలోనే మూడవ ఆర్థిక శక్తివంత దేశంగా నిలుస్తామని తెలిపారు. గత ఏడాది చివరి వరకూ ఇండియా జపాన్ కన్నా వెనుక ఉండి, ఐదవ ఆర్థిక శక్తిగా జాబితాలో ఉం ది. అయితే జపాన్‌ను మనం తోసిరాజన్నామని తెలిపారు. ఎప్రిల్‌లో ఐఎంఎఫ్, వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ సంస్థల నివేదిక వెలువడింది. ఇందులో ఇండియా నాలుగవ ఆర్థిక శక్తి కానుందని తెలిపారని గుర్తు చేశారు. దేశ జిడిపి ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో 4.187 బిలియన్ డాలర్లు దాటుతుంది. ఇది జపాన్ ఆర్థిక శక్తిని దాటేయడం కిం దికి తీసుకోవచ్చు. ఇక తలసరి ఆదాయం క్రమంలో భారతదేశ వివరాలు ఐఎంఎఫ్ డేటా ప్రకారం చూస్తే ఏడాదిలో రెండింతలు అయింది. పలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విశ్వసనీయ ప్రతిష్టాత్మక నివేదికలలో కూడా భారత్ అజేయ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న వైనం స్పష్టం అవుతోందని సిఇఒ తెలిపారు. ఐఎంఎఫ్ తమ ప్రపంచ ఆర్థిక .పరిస్థితి నివేదికలో భారతదేశ ఆర్థిక రంగం 2025 26 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతం ఎదుగుదల ఉంటుందని విశ్లేషించింది. నిర్ణీత ఆరున్నర శాతంతో పోలిస్తే కొద్దిగా మందగమనం ఉంటున్నప్పటికీ పరిస్థితి ద్విగుణీకృత రీతిలో ఉందని తెలిపారని సిఇఒ చెప్పారు. ఈ విషయాలన్నింటిని సిఇఒ ఇటీవలి నీతి ఆయోగ్ భేటీలో పమర్పించిన వికసిత్ రాజ్య వికసిత్ భారత్ ఏ2047 నివేదికలో తెలిపారు. ఇంతకు ముందటి వరకూ బలహీన స్థాయి ఐదవ ఆర్థిక శక్తిగా మన దేశందశాబ్ద కాలంలో బలీయ ఆర్థిక శక్తివంత దేశంగా ఎదిగింది. ఇది ఇప్పుడు నాలుగో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారడం తిరుగులేని విజయం అని నీతి ఆయోగ్ నిర్వాహక అధికారి వివరించారు. ఇక భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్ణీత 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుని తీరుతుందని వివరించారు.


### క్రెడిట్ మోడీదే: కేంద్ర మంత్రి జితేంద్ర

భారత్ ఇప్పుడు జపాన్‌ను దాటేసి, నాలుగో ఆర్థిక శక్తివంత దేశం అయిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. ఆదివారం జమ్మూకు వచ్చిన ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలనలో సాధించిన సత్ఫలితాలు, సాగిన ప్రగతి ప్రతిఫలంగానే ఇప్పుడు భారత్ ఈ విశిష్టతను సాధించామని మంత్రి తెలిపారు. జాతికి ఇంతటి ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. నీతి ఆయోగ్ నివేదిక క్రమంలో భారత్ ప్రగతి పథం గురించి ప్రపంచానికి తెలిసింది. మన రక్షణ వ్యవస్థను మనం తీర్చిదిద్దుకున్నామని, 2014లో అధికారంలోకి వచ్చినప్పటి పరిస్థితితో పోల్చుకుంటే చాలా వ్యత్యాసం ఉందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం భారత్‌కు కీలకం అని, ఈ దిశలోనే మనం ముందుకు సాగుతున్నామని , ఇప్పుడు మ నం సంపాదించుకున్న 4వ ర్యాంకుతో తేటతెల్లం అయిందని మంత్రి విశ్లేషించారు. నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రహమణ్యం వెలువరించిన నివేదికలోని అం శాలు భారతీయులందరికీ సంతోషదాయకం అన్నారు. అన్నింటికి ముందు ఈ శుభవార్త పట్ల తాను ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ప్రధా న మంత్రి కార్యాలయంలో సహాయ మంత్రి అయిన జితేంద్ర సింగ్ చెప్పారు.



# విశాఖ ఉక్కు నిలవాలి:ఆంధ్ర గర్వం నిలబడాలి

**విశాఖపట్నం ఆకాంక్ష మే 26 బి.రాజేష్ విశాఖ జిల్లా బ్యూరో :** విశాఖ ఉక్కు %-% ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజా పోరాటాల సారాంశం "విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" అనే నినాదం ఇప్పుడు ప్రతీ తెలుగువారి మదిలో ముద్రపడింది. విశాఖ ఉక్కు కర్మాగారం (విశాఖ స్టీల్ ప్లాంట్) ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్లాంటులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా పోరాటాలు కొనసాగిస్తున్నారు. 1971లో ప్రారంభమైన విశాఖ స్టీల్ ప్లాంట్, అనేకమంది ఆంధ్రుల త్యాగాలతో ఏర్పడింది. వేలాది ఎకరాల భూములు ప్రభుత్వానికి అప్పగించి, వారి జీవితాలను అర్పించిన ప్రజలకు ఇది కేవలం పరిశ్రమ మాత్రమే కాదు %-% జీవితాధారం కూడా. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, ప్రాంతీయ అభివృద్ధి అన్నీ దీనిపైనే ఆధారపడ్డాయి. ఆర్ ఐ ఎన్ ఎల్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) ద్వారా నడుపబడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం.. సముద్రతీర ప్రాంతంలో ఉన్న మొదటి స్టీల్ ప్లాంట్ అని చెప్పవచ్చు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థల్లో ముఖ్యమైన సంస్థగా స్టీల్ ప్లాంట్ గుర్తింపు పొందిన స్టీల్ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం దేశానికే తలమాణికం. ప్లాంట్ ఉత్పత్తి విభాగ సామర్థ్యం సుమారు 7.3 మిలియన్ టన్నులు. ఈ ప్లాంట్ లో గృహ నిర్మాణానికి ఉపయోగపడే ఇనుము రాడ్లు, వైర్ రాడ్లు (తారు తేయడానికి ఉపయోగపడే ఇనుము), రౌండ్లు, కోణాకారాలు, చానెల్‌లు, బీమ్‌లు (ఐ మరియు హెచ్ ఆకారంలో ఉండే బీమ్‌లు), బిలెట్స్ (ఇనుము ముద్దల రూపంలో ముడి పదార్థం), నిర్మాణ ఉక్కు (బిల్డింగ్స్, బ్రిడ్జిల కోసం ఘట్టించి తయారు చేసిన ఉక్కు భాగాలతో పాటు నిర్మాణం పరిశ్రమలకు అవసరమైన అన్ని ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. ఇందులో వేడి లోహం సుమారు 7.5 మిలియన్ టన్నులు ఉండగా.. సుమారు 6.3 మిలియన్ టన్నులు తుది ఉత్పత్తిగా విడుదల అవుతుంది. నాణ్యమైన ఉక్కు పదార్థాన్ని అందిచడంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కి ఎదురే లేదు.







## ఇక లాభాలు - ఆర్థిక స్థితి చూస్తే..

గతంలో విశాఖ ఉక్కు కర్మాగారం చాలా సంవత్సరాలు లాభాల్లోనే నడిచింది. భారతదేశంలో అత్యుత్తమ నాణ్యత గల ఉక్కు తయారీదారిగా పేరు సంపాదించింది. అయితే ప్లాంట్ ప్రస్తుత పరిస్థితి అంత బాగా లేదనే చెప్పాలి. గత కొంతకాలంగా ఉక్కు కర్మాగారం ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిలో ఉంది. 2021%-%22 ఆర్థిక సంవత్సరం సుమారు ?1,200 కోట్ల రూపాయలు నష్టాన్ని చవి చూసింది. ఈ నష్టానికి ముడి పదార్థాల ధరలు గణనీయంగా పెరగడం, స్థిరంగా ఉన్న ఉత్పత్తి ధరలు, కార్మిక ఖర్చులు అధికంగా ఉండడం, విస్తరణపై భారీగా ఖర్చు చేయడం వంటివి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఆర్ ఐ ఎన్ ఎల్ లో 100% వాటా అమ్మకం ద్వారా పూర్తి ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తుండడం బాధాకరమైన విషయం. కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం.. సంస్థ తగిన లాభాలను అందుకోలేకపోతున్నదనే అంశాన్ని చూపుతోంది. అయితే, ఇది సరైన దారి కాదని, కంపెనీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మికులు, రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## విశాఖ ఉక్కు కర్మాగారం - భూముల స్వాధీనం & ఆర్ 1 కార్డుల నేపథ్యం

విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం 1970లలో దాదాపు 22,000 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ భూములు ఎక్కువగా గాజువాక, అగనంపూడి, పెందుర్తి, గంగవరం, దువ్వాడ, పరిసర గ్రామాల ప్రజల నుండే తీసుకున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన ప్రజలకు పునరావాస కార్డులు (ఆర్ 1 కార్డులు) కూడా జారీ చేశారు. ఈ కార్డులు.. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ఇచ్చిన హామీకి గుర్తుగా ఉన్నాయి. విశాఖపట్నం జిల్లాలో భూములు కోల్పోయిన వారిని 16,850 మందిగా గుర్తించారు. వీరిలో 8,008 మందికి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (%=×చీూ%) ఉద్యోగాలు కల్పించింది. మిగిలిన 7,463 మంది ఇప్పటికీ ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారు. %=%1 కార్డుల పంపిణీ మొదటి విడత 1980ల ప్రారంభంలో జరిగింది. ఆపై 1990 - 2000 సంవత్సరం మధ్యకాలంలో పునరావాసానికి సంబంధించిన పునర్విచారణలు జరిగాయి. తరువాత 2010 లో కొన్ని గ్రామాలకు మిగిలిన హక్కు దార్లకు కూడా కార్డులు జారీ చేయబడ్డాయి. అయితే.. ఉద్యోగం పొందకుండా, %=%1 కార్డు కలిగి ఉన్న పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి పేర్లను కార్డుల్లో చేర్చే ప్రక్రియను మాత్రం కొనసాగిస్తోంది. కొంతమంది కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం డిప్లొమా ట్రైనింగ్ ద్వారా ఉద్యోగాలు పొందారు. ఉద్యోగం లేని వారికి, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్న వాగ్దానం కూడా చేశారు. కొంతకాలానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున, %=×చీూ% వారి పిల్లల పేర్లను %=%1 కార్డులో చేర్చే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వివరాలు 2020 మార్చి 23న లోక్‌సభలో ఇచ్చిన సమాధానంలో పేర్కొనబడ్డాయి. 40 ఏళ్లు పైబడిన వృద్ధుల కొరకు రూ.?10 లక్షల పరిహారం ఇవ్వాలని కొన్ని సంఘాలు డిమాండ్ చేస్తున్నా, కేంద్రం నుంచి ఎటువంటి ఆమోదం లేదు. 2021లో కేంద్ర ప్రభుత్వం రూ. 22 వేల కోట్ల లోటును సూచిస్తూ విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తిగా ప్రైవేటీకరించాలనే నిర్ణయం ప్రకటించింది. అప్పటినుంచి ఆందోళనలు, నిరసనలు ఎక్కువయ్యాయి. కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలసి ఉద్యమబాట పట్టారు. రెండు సంవత్సరాలకు పైగా నిరవధిక పోరాటం చేస్తూ ఉద్యోగులంతా కర్మాగారానికి అడ్డుగోడలా నిలబడి నిరంతరంగా ఆందోళన చేస్తున్నారు. రైలు రోకోలు, భారీ ర్యాలీలు, నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమల పరిరక్షణ సమితి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలతో ఒక సమితిగా ఏర్పడి ఒకే బాటలో ముందుకెళ్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, జనసేన, కమ్యూనిస్టు పార్టీల నేతృత్వంలో రాష్ట్రం నిరసనల ప్రకంపనలతో మార్మోగింది.

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పోరాటం




ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణపై వ్యతిరేఖత వ్యక్తం చేశారు. ప్రజల గళానికి ప్రతినిధిగా, ఆయన అనేక నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2024లో కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగార మూసివేతపై తుది నిర్ణయం తీసుకుంటే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, కార్మికులతో కలసి ఉద్యమంలో పాల్గొంటానని ఆయన ధైర్యంగా ప్రకటించారు. 2024 ఆగస్టులో, రాష్ట్ర మైనింగ్, జియాలజీ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా %=×చీూ% సిఎండీ అతుల్ భట్ మరియు ఇతర అధికారులతో సమావేశమై, సంస్థను నిలబెట్టేందుకు అవసరమైన మార్గాలను చర్చించారు. తరువాత కార్మికులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి అభిప్రాయాలు వినిపించారు.

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కృషి

తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి, ప్రస్తుత భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మొదటి నుంచీ ఉద్యమానికి గొప్ప మార్గదర్శిగా నిలిచారు. 2021లో కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పై ప్రైవేటీకరణ ప్రకటన చేసిన వెంటనే తన ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేశారు. ఇది ప్రజల హక్కుల పరిరక్షణలో ఆయన చూపిన నిబద్ధతకు నిదర్శనం. అంతేకాకుండా.. రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు సామూహిక రాజీనామాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. కార్మిక సంఘాల నిరసనలకు మద్దతుగా నడిచి, నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రత్యక్షంగా స్టీల్ ప్లాంట్ కార్మికులతో సమావేశమై, వారి సమస్యలు విన్నారు. ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమావేశమై, వారికి స్టీల్ ప్లాంట్ ప్రాధాన్యతను వివరించారు.

## ప్రజల్లో విశేష గుర్తింపు

విశాఖ ఉక్కు కోసం గంటా శ్రీనివాసరావు తీసుకున్న ఘాటైన వైఖరి ప్రజల్లో విశేష మద్దతు సంపాదించింది. ఉద్యమానికి ధైర్యాన్ని, దిశను ఇచ్చారు ఎమ్మెల్యే గంటా. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కృష ప్రస్తుత పిఠాపురం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత, పవన్ కళ్యాణ్ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను స్పష్టంగా వ్యతిరేకించారు. ప్రజా ఆస్తి సంరక్షణకు ఆయన తీసుకున్న పోరాటం ప్రత్యేక గుర్తింపు పొందింది. 2021 ఫిబ్రవరిలో, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించొద్దని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, తీవ్ర వ్యతిరేకతను బహిర్గతం చేశారు. "విశాఖ ఉక్కు %-% ఆంధ్రుల హక్కు" అనే నినాదానికి మద్దతుగా కార్మిక సంఘాల నాయకులతో సమావేశమై, ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుండి ప్రస్తుత విశాఖ నార్త్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు కూడా ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణపై వ్యతిరేకత వ్యక్తం చేశారు. 2021లో కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ పరిష్కారాల పైన దృష్టి పెట్టాలని కోరారు. కార్మిక సంఘాలతో కలిసి వారి సమస్యలను కేంద్రానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ 2021లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, ప్రైవేటీకరణపై ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖ ప్రాంత అభివృద్ధిపై దీని ప్రభావాన్ని గమనించి, ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మొదట్లో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించినా, తర్వాత ప్రత్యామ్నాయ పెట్టుబడులపై సూచనలు చేస్తూ పరోక్షంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్‌కు పెట్టుబడులు సమకూర్చడం, కొత్త అవకాశాలు కల్పించడం గురించి మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు విశాఖ స్టీల్ పోరాటాన్ని ముందుండి నడిపించారు. వందలాది రోజులు కొనసాగిన ఉక్కు సత్యాగ్రహం, బహిరంగ ర్యాలీలు, ధర్నాలలో చురుకుగా పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కూడా ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. కార్మికుల అభిప్రాయాలను కేంద్రానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ముందు ధర్నా, ఆంధ్రాలో బంద్, పాదయాత్రలు నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్‌లు అయిన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐ ఎన్ టి యు సి, టి ఎన్ టి యూ సి తదితర యూనియన్‌లు అన్ని కలిసి ఒకే వేదికపై ఐక్యత చూపించాయి. 365 రోజులకు పైగా నిరంతర దీక్షలు నిర్వహించారు. రైలురోకో, చక్రం ఆందోళనలు, హ్యూమన్ చెయిన్‌లు వంటి కార్యక్రమాలతో దేశ వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించారు. కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖా మంత్రి హెచ్.డి. కుమారస్వామి, విశాఖపట్నం ఉక్కు కర్మాగార పునరుద్ధరణకు సంబంధించి 2025 జనవరి 30న కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ప్లాంట్ లో వివిధ ఉత్పత్తి యూనిట్లను పరిశీలించారు. ప్లాంటు సీఎండీ, డైరెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై కర్మాగార పనితీరును సమీక్షించారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయాలను విన్న తరువాత కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలన్న యోచన లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఆశీర్వాదంతో, స్టీల్ ప్లాంట్ 100% ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ పునరుద్ధరణ కోసం ?11,440 కోట్ల రూపాయలు ఆమోదించింది. ఇందులో ?10,300 కోట్లు ఈక్విటీ రూపంలో, ?1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ లోన్‌ను ప్రిఫరెన్స్ షేర్ క్యాపిటల్‌గా మార్చడం జరిగింది. గతంలో 3,000కి పైగా కార్మికులను అన్యాయంగా తొలగించడం జరిగింది. శాంతియుత చర్చల్లో పాల్గొన్న నలుగురు కార్మికులను సస్పెండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులకు నోటీసులు పంపడం, కార్మికుల సమస్యలపై దురుసుగా వహరించడం వంటి చర్యలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంలో కార్మికులు, ప్రజలు ఉక్కు కర్మాగారానికి మద్దతుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు ప్రజలు, కార్మికులు ఈ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, గట్టి హెచ్చరికలు ఇస్తున్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అనేది పూర్తిగా ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అంశం.. ఇది కేవలం ఉద్యోగ సమస్య మాత్రమే కాదు - ఇది ప్రతి ఒక్కరి జీవిత హక్కు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కూడా ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. కార్మికుల అభిప్రాయాలను కేంద్రానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ముందు ధర్నా, ఆంధ్రాలో బంద్, పాదయాత్రలు నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్‌లు అయిన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐ ఎన్ టి యు సి, టి ఎన్ టి యూ సి తదితర యూనియన్‌లు అన్ని కలిసి ఒకే వేదికపై ఐక్యత చూపించాయి. 365 రోజులకు పైగా నిరంతర దీక్షలు నిర్వహించారు. రైలురోకో, చక్రం ఆందోళనలు, హ్యూమన్ చెయిన్‌లు వంటి కార్యక్రమాలతో దేశ వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించారు. కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖా మంత్రి హెచ్.డి. కుమారస్వామి, విశాఖపట్నం ఉక్కు కర్మాగార పునరుద్ధరణకు సంబంధించి 2025 జనవరి 30న కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ప్లాంట్ లో వివిధ ఉత్పత్తి యూనిట్లను పరిశీలించారు. ప్లాంటు సీఎండీ, డైరెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై కర్మాగార పనితీరును సమీక్షించారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయాలను విన్న తరువాత కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలన్న యోచన లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఆశీర్వాదంతో, స్టీల్ ప్లాంట్ 100% ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ పునరుద్ధరణ కోసం ?11,440 కోట్ల రూపాయలు ఆమోదించింది. ఇందులో ?10,300 కోట్లు ఈక్విటీ రూపంలో, ?1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ లోన్‌ను ప్రిఫరెన్స్ షేర్ క్యాపిటల్‌గా మార్చడం జరిగింది. గతంలో 3,000కి పైగా కార్మికులను అన్యాయంగా తొలగించడం జరిగింది. శాంతియుత చర్చల్లో పాల్గొన్న నలుగురు కార్మికులను సస్పెండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులకు నోటీసులు పంపడం, కార్మికుల సమస్యలపై దురుసుగా వహరించడం వంటి చర్యలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంలో కార్మికులు, ప్రజలు ఉక్కు కర్మాగారానికి మద్దతుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు ప్రజలు, కార్మికులు ఈ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, గట్టి హెచ్చరికలు ఇస్తున్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అనేది పూర్తిగా ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అంశం. ఇది కేవలం ఉద్యోగ సమస్య మాత్రమే కాదు %-% ఇది ప్రతి ఒక్కరి జీవిత హక్కు.

